RNI: APTEL/2013/54506

# నేటి ప్రస్థానం

తెలుగు దినపత్రిక




హైదరాబాద్ | గురువారం 11 -6-2026 | సంచిక: 13 | సంఖ్య: 255 పేజీలు: 4 | వేలు: 5/- | ఎడిటర్: సంధీప్ గౌడ్ వి



## ఫిఫా వరల్డ్ కప్ నేటి నుంచే..

**48 జట్లు.. 104 మ్యాచ్‌లతో చరిత్రలోనే అతిపెద్ద కప్!**

**అమెరికా, మెక్సికో, కెనడాలో 39 రోజుల పాటు సాకర్ జాతర**

ఫిఫా వరల్డ్ కప్ నేటి నుంచే.. 48 జట్లు.. 104 మ్యాచ్‌లతో చరిత్రలోనే అతిపెద్ద కప్! అభిమానలోకం ఊపిరి బిగబట్టి చూసే సాకర్ మహాసంగ్రామానికి కౌంట్‌డౌన్ ముగిసింది. నాలుగేండ్లకోసారి వచ్చి యావత్ క్రీడా ప్రపంచాన్ని మురిపించే ఫిఫా ప్రపంచకప్ గురువారం మొదలవుతోంది. ఈ మెగా టోర్నీకి తొలిసారి మూడు దేశాలు ఆతిథ్యం ఇస్తున్నాయి. అమెరికా, మెక్సికో, కెనడాలోని 16 నగరాల్లో, 39 రోజుల పాటు సాగే ఈ మెగా వార్ అభిమానులను కనువిందు చేయనుంది.




## పుష్కర కాలంలో అనేక మార్పులు తీసుకుని వచ్చాం

### మాటలతో కాకుండా చేతలతో అభివృద్ధి చేసి చూపాం

- 12 ఏళ్లుగా కాంగ్రెస్ పాపాలను కడుక్కుంటూ వస్తున్నాం
- కాంగ్రెస్ పాలనలో వ్యవస్థల ధ్వంసం...వేలకోట్ల కుంభకోణాలు
- 2014కు ముందు..ఇప్పుడు దేశ పరిస్థితిని ప్రజలు గమనించాలి
- 'వికసిత్ భారత్ 2047' దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం
- 12 ఏళ్లు ప్రధానిగా పనిచేసే అవకాశం ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు
- ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాల భేటీలో ప్రధాని మోడీ ప్రసంగం

న్యూఢిల్లీ: కాంగ్రెస్ హయాంలో దేశంలో అనేక సమస్యలు ఉండేవని.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత

## ఇదే 'ఫ్యూచర్'

- గ్రీన్‌ఫార్మా, స్పోర్ట్స్, హెల్త్, ఎడ్యుకేషనల్, డేటా సెంటర్లతో విరాజిల్లబోతోంది
- టోక్యో, సింగపూర్, న్యూయార్క్ వంటి గొప్ప నగరాలతో పోటీ పడబోతోంది
- ఎఫ్‌సీడీఏ కార్యాలయ భవనం ప్రారంభోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

- గ్రీన్‌ఫార్మా, స్పోర్ట్స్, హెల్త్, ఎడ్యుకేషనల్, డేటా సెంటర్లతో విరాజిల్లబోతోంది
- టోక్యో, సింగపూర్, న్యూయార్క్ వంటి గొప్ప నగరాలతో పోటీ పడబోతోంది
- ఎఫ్‌సీడీఏ కార్యాలయ భవనం ప్రారంభోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి



రంగారెడ్డి జిల్లా: 'భారత్ ఫ్యూచర్ సిటీ ప్రపంచానికి ఓ దిక్సూచిగా మారబోతోంది. గ్రీన్‌ఫార్మా, స్పోర్ట్స్, హెల్త్, ఎడ్యుకేషనల్, డేటా సెంటర్లు, ఏఐ, ఫార్చ్యూన్-- 500 కంపెనీలతో విరాజిల్లబోతోంది. టోక్యో, సింగపూర్, న్యూయార్క్ వంటి గొప్ప నగరాలతో పోటీ

2లో

## కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనం?



- సోనియా నుంచే ప్రతిపాదన
- దీదీకి కాంగ్రెస్ ఉపాధ్యక్ష పదవి
- ప్రధాన కార్యదర్శిగా అభిషేక్
- సమయం కోరిన మమత
- జాతీయ మీడియాలో కథనాలు
- వార్తలను ఖండించిన టీఎంసీ

2లో



## బాధితులకు ప్రభుత్వం రూ కోటి పరిహారం ఇవ్వకుంటే.. జగన్ అల్టిమేటం..!!

3లో

## మేడ్చల్ గ్రాండ్యూర్ వెంచర్ సమస్యను తక్షణమే పరిష్కరించాలి

## ఏపీ రాజధానిలో కీలక పరిణామం..

- అమరావతిలో రూ.1235 కోట్లతో కేంద్రం భారీ ప్రాజెక్ట్
- అమరావతిలో భారీ ప్రాజెక్టుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం
- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నివాసాల కోసం రూ.1235 కోట్లు కేటాయింపు
- మొత్తం 11 టవర్లలో 1504 నివాస గృహాలు నిర్మించనున్న సీపీడబ్ల్యూడీ
- పర్యావరణ హితంగా, గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలతో నిర్మాణం
- నిర్మాణ, నిర్వహణ దశల్లో స్థానికంగా భారీగా ఉపాధి అవకాశాలు



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అభివృద్ధి పనుల దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ), అమరావతిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం భారీ నివాస సముదాయాల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు కోసం

2లో

## దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి

- రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్
- అభద్రతా భావంతో రేవంత్ వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారన్న కిషన్ రెడ్డి
- రాష్ట్ర అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టులపై చర్చకు రావాలని సవాల్
- ఒక్క ప్రాజెక్టును అడ్డుకున్నట్లు నిరూపించినా రాజీనామా చేస్తానన్న కిషన్ రెడ్డి

2లో

## మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ రద్దు..

- మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ రద్దు
- హైదరాబాద్ కోర్టు కేసు వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని ఆరోపణలు
- దీనిని ప్రజాస్వామ్య హత్యగా అభివర్ణించిన కాంగ్రెస్ పార్టీ
- నామినేషన్ రద్దుతో ముగ్గురు బీజేపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక
- లైంగిక వేధింపుల ఫిర్యాదుపై చర్యలు తీసుకోలేదని మీనాక్షిపై ప్రైవేట్ కంప్లైంట్

## కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్ట్: మంత్రి ఉత్తమ్



జయశంకర్ భూపాలపల్లి: కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మండిపడ్డారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మేడిగడ్డ బ్యారేజ్‌ను సందర్శించారు. బ్యారేజ్ వద్ద కొనసాగుతున్న జియో టెక్నికల్, జియో ఫిజికల్ పరీక్షలలో భాగంగా బోర్ హోల్స్ పనులను పరిశీలించారు. దివంగత సీఎం వైఎస్సార్ హయాంలోనే రాష్ట్ర రైతాంగానికి సాగు తాగునీరు అందించడానికి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టామని.. కాంగ్రెస్ ప్రభుత్వంలో 30 శాతం పనులు పూర్తి చేశామన్నారు.

## తాను తెలంగాణను ఎప్పుడూ వ్యతిరేకించలేదన్న పవన్ కల్యాణ్

### ఉత్తర, దక్షిణ విభజన, తెలంగాణ ఏర్పాటుకు వ్యతిరేకతపై పవన్ కల్యాణ్ స్పందన

- ఉత్తర-దక్షిణ విభజన వాదం దేశానికి ప్రమాదకరమని పవన్ హెచ్చరిక
- తొలిసారిగా ఏఎన్ఐకి ఇచ్చిన పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు
- రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టవద్దు
- ఏపీకి రూ.7,707 కోట్లు కేటాయించిన కేంద్రానికి ధన్యవాదాలు
- విభజన జరిగిన తీరును మాత్రమే వ్యతిరేకించినట్లు వెల్లడి



నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక

# ఇదే 'ఫ్యూచర్'

పడబోతోంది. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి వేదికగా నిలవబోతోంది' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో పోటీ పడేలా ఎనిమిదేళ్లలో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేసుకోవాలని, ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. బుధవారం సాయంత్రం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట వేదికగా నిర్మించిన ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఎఫ్‌సీడీఏ విజన్ ఇన్ యాక్షన్ ప్లాన్ పోర్టల్, లోగోను ఆవిష్కరించారు. అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ప్రపంచ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'భారత్ ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టు వాస్తవరూపం దాల్చుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు రాష్ట్ర భవిష్యత్తు ముఖచిత్రాన్ని మార్చబోతోందని ధీమా వ్యక్తం చేశారు. కేవలం 150 రోజుల రికార్డు




సమయంలో ఫ్యూచర్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయ భవనాన్ని పూర్తి చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి, వేగానికి నిదర్శనమని ముఖ్యమంత్రి తెలిపారు. రాబోయే ఎనిమిదేళ్లలో ఫ్యూచర్ సిటీని న్యూయార్క్, టోక్యో, సింగపూర్ వంటి అంతర్జాతీయ నగరాలకు దీటుగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. 2034 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్య సాధనలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. గతంలో హైటెక్ సిటీ, ఔటర్ రింగ్ రోడ్, జీనోమ్ వ్యాలీ వంటి ప్రాజెక్టులతో హైదరాబాద్ విస్తరించడం వల్లే ప్రపంచ పటంలో నగరానికి ప్రత్యేక స్థానం లభించిందని గుర్తుచేశారు. ప్రస్తుతం ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును అడ్డుకునేందుకు బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు తిరస్కరించిన ఆ పార్టీ, అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తే రాజకీయంగా మరింత కనుమరుగవుతుందని హెచ్చరించారు. ఇటీవల కురిసిన వర్షాలకు హైదరాబాద్‌లో రహదారులు జలమయం కావడాన్ని ప్రస్తావిస్తూ.. చెరువులు, నీటి వనరులు ఆక్రమణలే ఇందుకు ప్రధాన కారణమని ముఖ్యమంత్రి అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన భూకబ్జాలను తొలగించి, చెరువులను పునరుద్ధరించడం ద్వారా 'లేక్ ఎకానమీ'ని అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేందుకు ఈ ఏడాది డిసెంబర్‌లో మరో గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ నగరాన్ని నిరంతరం విస్తరించడం వల్లే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని ఆయన అన్నారు. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లాలో భూముల ధరలు బంగారం ధరను మించిపోయాయని పేర్కొన్నారు. ఆనాటి నిజాం రాజులు, కులీకుతుబ్‌షాలు హైదరాబాద్ నగరాన్ని అనేక పర్యాయాలు విస్తరించారని గుర్తుచేశారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని, ఇలాగే వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కదని ముఖ్యమంత్రి విమర్శించారు.

# ఏపీ రాజధానిలో కీలక పరిణామం..

(మొదటి పేజీ తరువాయి)

రూ.1,234.91 కోట్లను కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్ట్ వ్యయాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే బడ్జెటరీ మద్దతు ద్వారా భరించనుంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (సీపీడబ్ల్యూడీ) చేపట్టనుంది. ఇప్పటికే ప్రీ-బిడ్ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని, టెండర్ పత్రాల రూపకల్పన ప్రక్రియ పురోగతిలో ఉందని కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా రాజధాని అమరావతిలో కేంద్రం చేపడుతున్న మొట్టమొదటి జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామడేషన్ (జీపీఆర్ఏ) ప్రాజెక్ట్ ఇదే కావడం గమనార్హం. మొత్తం 17 ఎకరాల విస్తీర్ణంలో ఈ జీపీఆర్ఏ క్యాంపస్‌ను నిర్మించనున్నారు. ఇందులో భాగంగా 11 నివాస టవర్లను ఏర్పాటు చేసి, టైప్-II నుంచి టైప్-VI వరకు వివిధ కేటగిరీలలో మొత్తం 1,504 ఫ్లాట్లను నిర్మిస్తారు. ప్రాజెక్టులో భాగంగా 1,972 కార్లు పార్క్ చేసుకునేలా బేస్‌మెంట్ పార్కింగ్ సదుపాయం కల్పిస్తారు. ఈ ప్రాజెక్టు మొత్తం నిర్మాణ విస్తీర్ణం 31.30 లక్షల చదరపు అడుగులుగా ఉంది. అమరావతిలో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై ఆర్థిక భారాన్ని తగ్గించి, వారికి తగిన నివాస సౌకర్యం కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. కార్యాలయాలకు సమీపంలోనే నివాసం ఉండటం వల్ల ఉద్యోగుల నైతిక స్థైర్యం, పనితీరు మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఇది ప్రభుత్వ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగేందుకు దోహదపడుతుందని ప్రకటనలో వివరించారు. ఈ ప్రాజెక్టును పూర్తిగా పర్యావరణ హితంగా, గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించనున్నారు.

# తాను తెలంగాణను ఎప్పుడూ వ్యతిరేకించలేదన్న పవన్ కల్యాణ్

ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే ధోరణులు దేశ సమగ్రతకు అత్యంత ప్రమాదకరమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. ఇలాంటి విభజనవాద ధోరణులు దేశ శ్రేయస్సుకు ఏమాత్రం శ్రేయస్కరం కావని ఆయన స్పష్టం చేశారు. తాను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఎన్నడూ వ్యతిరేకించలేదని, కేవలం విభజన జరిగిన అశాస్త్రీయ విధానాన్ని మాత్రమే తప్పుబట్టానని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

తొలిసారిగా ఆయన ఢిల్లీలో ఏఎన్ఐ వార్తాసంస్థ ఎడిటర్ స్మితా ప్రకాశ్‌తో నిర్వహించిన పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజకీయాలు, పరిపాలన, వ్యక్తిగత అంశాలతో పాటు పలు జాతీయ అంశాలపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు. సుమారు 84 నిమిషాల పాటు సాగిన ఈ ఇంటర్వ్యూలో పవన్ మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న నాయకులు ఒక ప్రాంతాన్ని మరో ప్రాంతంతో పోల్చి ప్రజల మధ్య వైషమ్యాలు పెంచడం సరికాదన్నారు. గతంలో కొందరు నేతలు తనను హైదరాబాద్ రావొద్దని అన్నారని గుర్తుచేస్తూ, అదే తర్కాన్ని పాటిస్తే రాహుల్ గాంధీ వంటి జాతీయ నాయకులను కూడా కొన్ని ప్రాంతాలకు వెళ్లవద్దని చెప్పాల్సి ఉంటుందని, ఇటువంటి సంకుచిత రాజకీయాలు దేశానికి తగవని హితవు పలికారు. 570కి పైగా సంస్థానాలను విలీనం చేసి భారతదేశాన్ని పటిష్టం చేసిన చరిత్రను స్మరిస్తూ, విభజనవాదం దేశ ఐక్యతకు గొడ్డలిపెట్టు అని ఆయన అభిప్రాయపడ్డారు.

'వీబీ జీ రామ్ జీ' పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,707.21 కోట్లు కేటాయించినందుకు పవన్ కల్యాణ్ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.



దేశవ్యాప్తంగా రాష్ట్రాలకు అందిన నిధుల్లో ఇది మూడో అత్యధిక కేటాయింపు అని ఆయన పేర్కొన్నారు. ఈ నిధుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే తన ఆకాంక్ష అని పవన్ కల్యాణ్ తెలిపారు. తెలంగాణలో కూడా తమ పార్టీ పోటీ చేయాలని పార్టీ శ్రేణులు కోరుతున్నారని వెల్లడించారు. ఈ దేశంలో పౌరులు ఎవరైనా, ఎక్కడికైనా వెళ్లే స్వేచ్ఛ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఇంటర్వ్యూలో భాగంగా తెలంగాణపై తన భవిష్యత్ ప్రణాళికలు, ఆధ్యాత్మిక విశ్వాసాలు, ఉచిత పథకాల ప్రభావం, భాషా రాజకీయాలు, ఐటీ రంగంలో ఉద్యోగాల కల్పన వంటి అనేక అంశాలపై పవన్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఎన్డీయే సమావేశాల నిమిత్తం ఢిల్లీలో ఉన్న తరుణంలో ఆయన ఈ పాడ్‌కాస్ట్‌లో పాల్గొనడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.

# పుష్కర కాలంలో అనేక మార్పులు తీసుకుని వచ్చాం

అనేక మార్పులు తెచ్చామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక దేశ ప్రజల్లో నమ్మకం పెరిగిందన్న ఆయన.. దేశాభివృద్ధికి స్థిరమైన ప్రభుత్వం ఉండాలని ప్రజలు కోరుకున్నారని చెప్పారు. ప్రధానిగా 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఢిల్లీలో జరిగిన ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సదస్సుకు ప్రధాని మోదీ హాజరై ప్రసంగించారు. ఎక్కువ కాలం ప్రధానిగా ఉండే అవకాశం ఇచ్చిన దేశప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్డీయేలో ఉన్న అన్ని పార్టీలకు ఈ విజయం దక్కుతుందన్న ఆయన.. దేశ రాజకీయాల్లో నేడు చారిత్రకమైన రోజుగా అభివర్ణించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. రూ.వేల కోట్ల కుంభకోణాలు జరిగాయి. అభివృద్ధి రేటు దారుణంగా ఉండేది. మేం వచ్చాక రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాల అభివృద్ధిపై దృష్టి పెట్టాం. ఇంటర్నెట్ వాడేవాళ్ల సంఖ్య 25 కోట్ల నుంచి వంద కోట్లకు పెంచాం. భారత్ 2014కు ముందు.. ఇప్పుడెలా ఉందో గమనించాలి. ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత పెను మార్పులను ప్రజలు బేరీజు వేసుకోవాలి. కేవలం 12 ఏళ్లలోనే ఇన్ని మార్పులు తీసుకొచ్చాం. మా పథకాలు, కార్యక్రమాలను ప్రజలు కూడా ఆమోదించారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గతంలో 370 ఆర్టికల్ అంటేనే భయపడేవారు.. మేం రద్దు చేశాం. గతంలో ఉగ్రవాదం పేరు చెబితే భయపడేవారు. మేం వచ్చాక దాడులు చేశాం. దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాం. 'వికసిత్ భారత్ 2047' దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. దేశంలో వస్తోన్న పెనుమార్పులను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోంది. పలు దేశాలు సమస్యల పరిష్కారం కోసం మన వైపు చూస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ తన వైఫల్యాలను హిందువులపై నెట్టిందని ధ్వజమెత్తారు. రూ.వేల కోట్ల కుంభకోణాలకు కాంగ్రెస్ పాల్పడిందని ఆగ్రహించారు. కాంగ్రెస్ పాలనలో వృద్ధిరేటు దారుణంగా ఉందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వ్యవస్థలు కుప్పకూలాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇనుప సంకెళ్ల నుంచి దేశాన్ని రక్షించామని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. అవినీతి రహితంగా ఎన్డీఏ పాలన సాగుతోందని స్పష్టం చేశారు. ప్రధానిగా సుదీర్ఘకాలం పనిచేసే అవకాశం దక్కడం తన అదృష్టమని తెలిపారు. ఇది తనకు అద్భుతమైన క్షణమని వ్యాఖ్యానించారు. తన జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశానని ప్రస్తావించారు. దేశ ప్రజలే తనకు దేవుళ్లు అని ఉద్ఘాటించారు. ఎన్డీఏలో ప్రతి పార్టీకి సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. తనను అభినందిస్తూ ఎన్డీఏ నేతలు తీర్మానం చేశారని పేర్కొన్నారు.

# దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై, కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన... అహంకారం, అభద్రతా భావం, తీవ్ర నిరాశతోనే రేవంత్ రెడ్డి వ్యక్తిగత విమర్శలకు, తప్పుడు ప్రచారాలకు దిగుతున్నారని ధ్వజమెత్తారు. "కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందంటే అది రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీల దయాదాక్షిణ్యాల వల్లేమీ కాదు. నేను అంబర్‌పేట్, సికింద్రాబాద్ ప్రజల ఆశీస్సులతో ఢిల్లీకి వెళ్లాను. రేవంత్ రెడ్డికి సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదు. తెలంగాణ ప్రజలకు, నా నియోజకవర్గానికి, నా పార్టీకి మాత్రమే నేను జవాబుదారీని" అని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. "రేవంత్ రెడ్డికి దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి. ప్రెస్ క్లబ్ అయినా సరే లేదా అమరవీరుల స్తూపం ముందైనా సరే నేను చర్చకు సిద్ధం" అని ప్రకటించారు. తాను తెలంగాణకు రావాల్సిన ఏ ఒక్క ప్రాజెక్టునైనా అడ్డుకున్నానని నిరూపిస్తే తక్షణమే రాజీనామా చేస్తానని, దీనిపై సీనియర్ జర్నలిస్టులతో ఒక కమిటీని వేసి విచారణ జరిపించాలని సవాల్ విసిరారు.

# ఫిఫా వరల్డ్ కప్ నేటి నుంచే..

మెక్సికో సిటీ : అభిమానలోకం ఊపిరి బిగబట్టి చూసే సాకర్ మహాసంగ్రామానికి కౌంట్‌డౌన్ ముగిసింది. నాలుగేండ్లకోసారి వచ్చి యావత్ క్రీడా ప్రపంచాన్ని మురిపించే ఫిఫా ప్రపంచకప్ గురువారం మొదలవుతోంది. ఈ మెగా టోర్నీకి తొలిసారి మూడు దేశాలు ఆతిథ్యం ఇస్తున్నాయి. అమెరికా, మెక్సికో, కెనడాలోని 16 నగరాల్లో, 39 రోజుల పాటు సాగే ఈ మెగా వార్ అభిమానులను కనువిందు చేయనుంది. భారత కాలమానం ప్రకారం అర్ధరాత్రి 12.30 గంటలకు ఆతిథ్య మెక్సికో, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగే తొలి పోరుతో ఈ సాకర్ జాతరకు తెరలేవనుంది. ప్రఖ్యాత మెక్సికో సిటీ స్టేడియం ఈ పోరుకు వేదిక కానుంది. ఈ మ్యాచ్‌కు ముందు 90 నిమిషాలపాటు అదిరిపోయే ప్రారంభ వేడుకలు నిర్వహిస్తారు. పాప్ స్టార్ షకీర తదితరులు తమ ప్రదర్శనలతో అలరిస్తారు. జూలై 19న న్యూజెర్సీలోని మెట్‌లైఫ్ స్టేడియంలో జరిగే ఫైనల్‌తో టోర్నీ ముగుస్తుంది.

సరికొత్త ఫార్మాట్.. రికార్డు మ్యాచ్‌లు

ఈ టోర్నీ గతంలో కంటే చాలా భిన్నంగా, భారీగా సాగనుంది. తొలిసారిగా జట్ల సంఖ్యను 32 నుంచి 48 జట్లకు పెంచారు. ఈ 48 జట్లను మొత్తం 12 గ్రూపులుగా (ఒక్కో గ్రూపులో నాలుగు జట్లు) విభజించారు. ప్రతి గ్రూప్ నుంచి టాప్-2లో నిలిచిన జట్లతో పాటు, మూడో స్థానంలో నిలిచిన అత్యుత్తమ 8 జట్లు కొత్తగా ప్రవేశపెట్టిన రౌండ్ ఆఫ్ -32 నాకౌట్ దశకు అర్హత సాధిస్తాయి. ఈ కొత్త ఫార్మాట్ వల్ల, టైటిల్ గెలవాలనుకునే జట్టు గతంలో కంటే ఒక మ్యాచ్ అదనంగా.. అంటే మొత్తం 8 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. దీనివల్ల ఆటగాళ్ల ఫిట్‌నెస్, బెంచ్ బలం జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించనున్నాయి.

దిగ్గజాల కల.. కుర్రాళ్ల కసి

ఈ విశ్వసమరంలో ఫుట్‌బాల్ అభిమానులను ఉర్రూతలూగించేందుకు మెగా స్టార్లు బరిలో నిలిచారు. వారిలో ముందున్న వ్యక్తి అర్జెంటీనా దిగ్గజం లియోనల్ మెస్సీ. 2022లో ఆ జట్టును విజేతగా నిలపడంతో పాటు ప్రపంచకప్ కలను సాకరం చేసుకున్న మెస్సీ మరో కప్‌ను ముద్దాడి తన అద్భుతమైన కెరీర్‌కు వీడ్కోలు పలకాలని పట్టుదలతో ఉన్నాడు. మెస్సీ మాదిరిగా పోర్చుగల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డోకు కూడా ఇదే చివరి ప్రపంచకప్ కావచ్చు. తన సుదీర్ఘ కెరీర్‌లో ఇంకా అందుకోని ఈ కప్ ట్రోఫీని ఈసారైనా సాధిస్తాడో లేదో చూడాలి. గత ఎడిషన్‌లో ఫైనల్ వరకు ఫ్రాన్స్‌ను ఒంటిచేత్తో నడిపించిన కిలియన్ ఎంబపే ఈసారి కూడా తన మెరుపు గోల్స్‌తో ప్రత్యర్థులకు చుక్కలు చూపేందుకు సిద్ధమయ్యాడు. ఫ్రాన్స్, ఇంగ్లండ్ జట్లు అమెరికా గడ్డపై యూరప్ జెండా ఎగరేయాలని చూస్తున్నాయి. ఇక బ్రెజిల్ స్టార్ నెమార్ సంప్రదాయ సాంబార్ ఆటతో మ్యాజిక్ చేసి తమ దేశానికి గత 24 ఏండ్లుగా దక్కని కప్పు కలను నిజం చేయాలని చూస్తున్నాడు. లామిన్ యామల్(స్పెయిన్), గిల్బర్టో మోరా (మెక్సికో) వంటి యువ ఆటగాళ్లు తమ ప్రతిభతో సంచలనాలు సృష్టించడానికి సిద్ధంగా ఉండగా, గత టోర్నీ డార్క్ హార్స్ మొరాకో స్ఫూర్తితో కొన్ని చిన్న జట్లు మేటి జట్లకు షాక్ ఇచ్చేందుకు వ్యూహాలు రచిస్తున్నాయి.

ఆడితే రూ. 87 కోట్లు.. కప్పు గెలిస్తే రూ.430 కోట్లు

ఈ ఎడిషన్ ఫిఫా వరల్డ్‌కప్ ప్రైజ్‌మనీని భారీగా పెంచారు. మొత్తంగా 655 మిలియన్ యూఎస్ డాలర్లు (దాదాపు రూ. 5,600) కేటాయించారు. విజేతగా నిలిచిన జట్టు అత్యధికంగా 50 మిలియన్లు (సుమారు రూ. 430 కోట్లు)అందుకుంటుంది. మెగా టోర్నీలో ఆడే ప్రతి దేశానికీ కనీస గ్యారెంటీగా 10.5 మిలియన్ డాలర్లు (రూ. 87 కోట్లు) లభిస్తాయి.

యునైటె8 స్పోర్ట్స్, జీ5 లో ప్రసారాలు

ఫిఫా వరల్డ్ కప్‌ను భారత్‌లో జీ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది.

# కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనం?

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ, జూన్ 10: తృణమూల్ కాంగ్రెస్ భవిష్యత్తుపై కొత్త రాజకీయ ఊహాగానాలు పుట్టుకొచ్చాయి. తృణమూల్ కాంగ్రెస్‌ను కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ తానే స్వయంగా పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వద్ద ప్రతిపాదించినట్లు ఆ పార్టీ వర్గాలు సూచించాయి. టీఎంసీ అంతర్గత విభేదాలు, పలువురు ప్రముఖుల నిష్క్రమణలతో సతమతమవుతున్న తరుణంలో ఈ సంప్రదింపులు జరుగడం, భవిష్యత్ ఎన్నికల పోరాటాల ముందు పార్టీ స్థిరత్వంపై ప్రశ్నలను లేవనెత్తుతున్నది. టీఎంసీపై బీజేపీ నుండి పెరుగుతున్న రాజకీయ ఒత్తిడిపై సోనియా గాంధీ తన ఆందోళనను వ్యక్తం చేసినట్లు తెలుస్తున్నది. కాంగ్రెస్‌లో విలీనం చేయడం వల్ల ప్రతిపక్షం బలోపేతం కావడమే కాకుండా బీజేపీ విసిరే సవాళ్లను ఎదుర్కోవడంలోనూ అది సహాయపడుతుందని మమత వద్ద సోనియా సూచించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. సోనియాగాంధీ స్వయంగా మమతా బెనర్జీని సంప్రదించి ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారని ఆ వర్గాలు పేర్కొన్నాయి.

**కీలక పదవుల ఆఫర్**

విలీనం జరిగితే అనుసరించాల్సిన కార్యాచరణ ప్రణాళికను కాంగ్రెస్ నాయకత్వం రూపొందించి ఉండవచ్చని వర్గాలు పేర్కొన్నాయి. ఈ ప్రతిపాదన ప్రకారం కాంగ్రెస్ పార్టీలో మమతా బెనర్జీకి జాతీయ ఉపాధ్యక్షురాలి పదవిని ఆఫర్ చేయవచ్చు. అదే సమయంలో టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మమత మేనల్లుడు, ఎంపీ అభిషేక్ బెనర్జీకి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కీలక నాయకత్వ పాత్రలో చోటు కల్పించవచ్చు అని పార్టీ వర్గాలు తెలిపాయి.

## మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ రద్దు..

కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఆమె దాఖలు చేసిన నామినేషన్ మంగళవారం తిరస్కరణకు గురైంది. హైదరాబాద్‌లోని ఒక కోర్టులో తనపై నమోదైన ప్రైవేట్ ఫిర్యాదు వివరాలను ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించలేదన్న అభ్యంతరాల నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి ఈ నిర్ణయం తీసుకున్నారు.

**ఏమిటీ కేసు?**

2025లో హైదరాబాద్‌కు చెందిన కాంగ్రెస్ మాజీ మహిళా కార్పొరేటర్ ఒకరు మీనాక్షి నటరాజన్‌పై ప్రైవేట్ ఫిర్యాదు దాఖలు చేశారు. తనను వేధించిన అతడిపై 2022, మే నెల 7న పంజాగుట్ట, 2023 జూన్ 28న బెంగళూరులోని కుబ్బన్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయని ఫిర్యాదుదారు వెల్లడించారు. తనను వేధించిన నాయకుడిని అరెస్టు చేయాలంటూ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ వద్ద బాధితురాలు నిరసనకు దిగారు. దీంతో ఆరోపణలు ఎదుర్కొన్న నాయకుడి జిల్లా కమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. అయితే అతడిపై చర్యలు తీసుకోవాలని పార్టీకి అనేకమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని బాధితురాలు నాడు ఆరోపించారు. మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకువెళ్తే అతడిని సస్పెండ్ చేశామని చెప్పారని, కానీ సస్పెన్షన్‌కు సంబంధించిన ధృవపత్రం ఇవ్వలేదని తెలిపారు.



## గుట్టెక్కి చూస్తే తిరుపతి రెడ్డి, కొండల్ రెడ్డి లే అవుట్ కనిపిస్తది.. కోహెడ ఫ్రూట్ మార్కెట్ బాధిత రైతు

ఇప్పుడు ఈ భూములు పోతే మేము రోడ్ల మీద పడాలి. ప్రాణాలైనా అర్పిస్తాము కానీ సరైన నష్టపరిహారం ఇవ్వకపోతే భూమిని మాత్రం ఇవ్వమంటున్నారు కోహెడ ఫ్రూట్ మార్కెట్ నిర్మాణం కోసం భూసేకరణలో భూములు కోల్పోతున్నబాధిత రైతులు. నేటి ప్రస్థానం । కోహెడ ఫ్రూట్ మార్కెట్ నిర్మాణం కోసం భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ భూముల పక్కన రేవంత్ రెడ్డి సోదరులు తిరుపతి రెడ్డి, కొండల్ రెడ్డి భూములు ఉన్నాయి.. వాళ్ల భూములకు డిమాండ్ పెంచడానికి మా భూములు లాక్కుంటున్నారని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు ఈ భూములు పోతే మేము రోడ్ల మీద పడాలి. ప్రాణాలైనా అర్పిస్తాము కానీ సరైన నష్టపరిహారం ఇవ్వకపోతే భూమిని మాత్రం ఇవ్వమంటున్నారు. ఓ రైతు మాట్లాడుతూ..ఎనుముల రేవంత్ రెడ్డి వచ్చి శంకుస్థాపన చేసిండు.. కొంచెం డబ్బులు కేటాయించిండు. అక్కడ భూమిని ఇక్కడ భూమిని చూస్తే దాని లెవలింగ్‌కు కూడా డబ్బు సరిపోదు. ఈ పక్కనే రేవంత్ రెడ్డి సోదరులు కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డికి చెందిన 300 ఎకరాలుంది. కోహెడ్ గుట్టెక్కి చూస్తే హెచ్ఎండీఏ లే అవుట్ పెట్టి ఇక్కడ నడిపిస్తున్నరు. ఇక్కడ 300 నుంచి 600 ఎకరాలు లే అవుట్ చేశారు. ఇది అవుతదా.. స్కామా మాకు ఏది అర్థం కావడం లేదన్నాడు.ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నరు. రైతులను ఇబ్బంది పెడుతన్నరు. కోహెడ గుట్టెక్కి చూస్తే తిరుపతి రెడ్డి, కొండల్ రెడ్డి లే అవుట్ కనిపిస్తది. వాళ్ల భూములకు డిమాండ్ రావడం కోసం ఇక్కడ మార్కెట్ ఏర్పాటు చేశారు. డెవలప్ మెంట్ అంటే మార్కెట్‌కు మేం సహకరిస్తం. అభివృద్ధికి మేం అడ్డుపడటం లేదు. పొజిషన్ మీదున్నది పేద రైతులు, ఎస్సీ, ఎస్టీలు బీసీలున్నరు. మేమేం అంటున్నం. భూమికి భూమి అన్న ఇవ్వండి.. ఇదే కానిస్టిట్యుయెన్సీలో ఇచ్చిన నష్టపరిహారం ఇమ్మంటున్నం.. వేరే ఏం మాట్లాడలేదున్న మేం. ఈ భూమి పోతే మా పరిస్థితి చాలా గోరం.. రోడ్డు మీద పడాలే. చివరికి ఆస్తి రూపంలో మాకున్న దిక్కు ఇదేనంటూ వాపోయాడు.

## బాధితులకు ప్రభుత్వం రూ కోటి పరిహారం ఇవ్వకుంటే.. జగన్ అల్టిమేటం..!!



నేటి ప్రస్థానం।విశాఖ స్టీల్ ప్లాంట్ బాధితులకు మాజీ సీఎం జగన్ కీలక హామీ ఇచ్చారు. ప్రమాద బాధితులను పరామర్శించిన జగన్.. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే ప్రకటించిన పరిహారం పైన ఆగ్రహం వ్యక్తం చేసారు. కార్మికులకు రావాల్సినవే ఇస్తున్నారు కానీ, ప్రభుత్వం స్పందించదా అంటూ నిలదీసారు. మరణించిన కార్మిక కుటుంబాలకు గతంలో తాము ఇచ్చిన విధంగా రూ కోటి ఇవ్వాలని డిమాండ్ చేసారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోవటం పైన మాజీ సీఎం జగన్ ఆవేదన వ్యక్తం చేసారు. బాధిత కుటుంబాలను పరామర్శించిన జగన్.. వారికి ధైర్యం చెప్పారు. స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల పరిస్థితి బాగోలేదని జగన్ వ్యాఖ్యానించారు. స్టీల్ ప్లాంట్ పరిస్థితి తాము అధికారంలో ఉన్న సమయంలో ఎలా ఉందో.. ఇప్పుడు ఎలా ఉందో గమనించాలో చూడాలని వ్యాఖ్యానించారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను వైసీపీ అడ్డుకుందని చెప్పారు. 2021 మార్చి లో ప్రధానికి మోదీకి లేఖ రాయటంతో పాటుగా అసెంబ్లీలో తీర్మానం చేసిన అంశాన్ని గుర్తు చేసారు. ఇలాంటి ప్రమాదం జరిగిన సమయంలో ప్రభుత్వాలు మానవత్వంతో వ్యవహరించాలని చెప్పారు. ప్లాంట్ కార్మికుల కోసం నిలబడ్డామని వివరించారు. వైసీపీ ప్రభుత్వం దిగే సమయంలో ప్లాంట్ లో 28 వేల మంది పని చేస్తున్నారని.. ఈ రెండేళ్ల కాలంలో 10,500 మందిని తెలిగించారని జగన్ లెక్కలు వివరించారు. ప్లాంట్ లో 6,500 మంది కాంట్రాక్టు ఉద్యోగులను తెలిగించారని.. వీఆర్ఎస్ పేరుతో 1800 మంది పైన ఒత్తిడి చేసి తప్పించారని వివరించారు. ఉద్యోగుల సంఖ్యను 16వేలకు కుదించారు. ప్లాంట్ ఉద్యోగుల పరిస్థితి దారుణంగా ఉందని.. నాలుగు నెలల జీతాలు బకాయిలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఉత్పత్తితో ఉద్యోగుల వేతనాలకు ముడి పెట్టటం పైన ఆగ్రహం వ్యక్తం చేసారు. రూ 11,440 కోట్ల ప్యాకేజీ నిర్వహణ కోసం కాదని.. వీఆర్ఎస్, బ్యాంకు లోన్ల కోసమే ఈ ప్యాకేజీని ఇచ్చారని ఆరోపించారు. స్టీల్ ప్లాంట్ ప్రమాదానికి ఉద్యోగులు కారణం కాదన్నారు. ఇలాంటి సమయంలో మానవత్వం చూపించాలన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఇలాంటి ప్రమాదమే విశాఖలో ఒకటి జరిగితే రూ కోటీ చొప్పున పరిహారం ఇచ్చామని గుర్తు చేసారు. పరామర్శ పేరుతో వచ్చిన లోకేష్ చేసిన వ్యాఖ్యల పైన ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బాధితులకు అందుతున్న పరిహారం వారికి న్యాయ పరంగా రావాల్సినవే అని చెప్పుకొచ్చారు. గతంలో తాము చేసి చూపించిన విధంగానే.. ఇప్పుడు ప్రభుత్వం బాధితులకు రూ కోటి చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం స్పందించకపోతే.. తాము అధికారంలోకి వచ్చిన తరువాత చెల్లిస్తామని జగన్ వెల్లడించారు.






# మేడ్చల్ గ్రాండ్యూర్ వెంచర్ సమస్యను తక్షణమే పరిష్కరించాలి

## బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి...

**ఈ రోజు మేడ్చల్ పట్టణములో ఉన్న గ్రాండ్యూర్ వెంచర్‌ను "ప్రొహిబిటెడ్" జాబితాలో చేర్చడంతో అక్కడి ప్లాట్, ఇంటి యజమానులు, ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వారి సమస్యలను తెలుసుకోవడానికి భారతీయ జనతా పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ ఏనుగు సుదర్శన్ రెడ్డి గారు వెంచర్‌ను ప్రత్యక్షంగా సందర్శించి బాధితులతో మాట్లాడారు. అనంతరం మేడ్చల్ తహసీల్దార్ గారిని కలిసి ఈ సమస్యపై చర్చించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.**

ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి సంపాదించిన డబ్బుతో ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలు నేడు అనిశ్చితిలో పడటం బాధాకరమని పేర్కొన్నారు. ప్రజల ఆస్తి హక్కులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే భారతీయ జనతా పార్టీ ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టడానికి వెనుకాడదని హెచ్చరించారు.ప్రజల సమస్యల



పరిష్కారమే బీజేపీ లక్ష్యంగా -- బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది అని అన్నారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మేడ్చల్ బీజేపీ నాయకులు మేడ్చల్ డివిజన్ అధ్యక్షురాలు శైలజారినాథ్, జిల్లా ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్,ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ దాస్, ఉపాధ్యక్షులు మైసర్ రాజు,కార్యదర్శి విష్ణ



మూర్తి గౌడ్, మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్తా,సి చ్ శ్రీనివాస్ గౌడ్ సీనియర్ నాయకులు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బొజ్జ రాఘవరెడ్డి, సీనియర్ నాయకులు బుజ్జా వంశీధర్ రెడ్డి,సి ఏచ్ శ్రీపాల్ రెడ్డి, మహేష్ గౌలికర్, ప్లాట్ యజమానులు శ్రీనివాస్, సంజయ్, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు

# మాదారంలో రోడ్డు మరమ్మతులకు శ్రీకారం

### ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చొరవతో ప్యాచ్ వర్క్ పనుల ప్రారంభం

### ప్రజల సమస్యపై వెంటనే స్పందించిన ప్రజాప్రతినిధులు -- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

**జిన్నారం (గడ్డపోతారం), జూన్ 10 (నేటి ప్రస్థానం ):** గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామ ప్రధాన రహదారిపై నెలకొన్న గుంతల సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. గత కొంతకాలంగా రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారడంతో వాహనదారులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారిపై ప్రయాణం ప్రమాదకరంగా మారడంతో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిస్థితిని గమనించిన స్థానిక వైస్ చైర్మన్, కౌన్సిలర్లు సమస్య తీవ్రతను పరిశీలించి స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఇబ్బందులను తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి రహదారి మరమ్మతు పనులు చేపట్టాలని ఆర్ అండ్ బి (రోడ్స్ అండ్ బిల్డింగ్స్) శాఖ అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి అధికారులు మాదారం గ్రామ ప్రధాన రహదారిపై ప్యాచ్ వర్క్ పనులను ప్రారంభించారు. ఈ పనులను స్థానిక వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, కౌన్సిలర్లు మల్లేష్, నవీన్, స్వాతి తదితరులు దగ్గరుండి పర్యవేక్షించారు. రహదారి గుంతలను పూడ్చి ప్రయాణికులకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించే దిశగా అధికారులు చర్యలు చేపట్టడం పట్ల గ్రామ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.రోడ్డు సమస్య పరిష్కారానికి చొరవ చూపి తక్షణ చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి, అలాగే సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్థానిక ప్రజాప్రతినిధులకు గ్రామస్తులు, వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, కౌన్సిలర్లు మల్లేష్, నవీన్, స్వాతి, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## భార్యను అనుమానంతో కాల్చి చంపిన భర్త

**మల్కాజిగిరి:** మల్కాజిగిరిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్యపై అనుమానంతో భర్త రివాల్వర్‌తో కాల్పులు జరిపి హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతురాలు నిషా రాణిగా గుర్తించారు. నిందితుడు అరుణ్ గతంలో అక్రమంగా రివాల్వర్ కలిగి ఉన్న కేసులో అరెస్టై జైలు శిక్ష అనుభవించి, ఇటీవలే బెయిల్‌పై విడుదలైనట్లు సమాచారం.తన మొదటి భార్యకు విడాకులు ఇచ్చిన అరుణ్, ఆమె సొంత చెల్లెలైన నిషా రాణిని ఐదేళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. అయితే కొంతకాలంగా భార్యపై అనుమానం పెంచుకున్న అతడు, అదే కారణంతో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. హత్య అనంతరం పరారీలో ఉన్న నిందితుడి కోసం మల్కాజిగిరి పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## భువనగిరిలో ఉపముఖ్యమంత్రి పర్యటన

భవనగిరి: భువనగిరి నియోజకవర్గంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంగళవారం పర్యటించి, రూ.11 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు విద్యుత్ శాఖ అభివృద్ధి పనులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేసారు. భువనగిరిలో నూతనంగా నిర్మించిన విద్యుత్ శాఖ (ట్రాణజా) యాదాద్రి ఎస్ఈ సర్కిల్ కార్యాలయ భవనాన్ని, అలాగే భూదాన్ పోచంపల్లి మండలం వంకమామిడి గ్రామంలో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. భువనగిరి సర్కిల్ ఆఫీస్ స్టోర్స్ కాంప్లెక్స్ (గోడౌన్) నిర్మాణానికి శంకుస్థాపన చేసారు.భట్టి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు ఆధునిక మౌలిక వసతుల కల్పనకు మన ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది. విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తామని అన్నారు.

# మీనాక్షీ కేసులో నిర్ణయాన్ని వెనక్కి తీసుకోండి..

## ఈసీని కోరిన సీనియర్ కాంగ్రెస్ నేతలు



**న్యూఢిల్లీ, నేటి ప్రస్థానం:** మీనాక్షీ నాటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను మధ్యప్రదేశ్ రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. దీంతో ఇవాళ సీనియర్ కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో ఎన్నికల సంఘాన్ని కలిశారు. రిటర్నింగ్ అధికారి తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేటి ప్రస్థానం న్యూఢిల్లీ: మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, ఏఐసీసీ తెలంగాణ దూత మీనాక్షీ నటరాజన్ వేసిన నామినేషన్ తిరస్కరణకు గురైన విషయం తెలిసిందే. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఇవాళ కేంద్ర ఎన్నికల సంఘంతో భేటీ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో పాటు అభ్యర్థి మీనాక్షి నటరాజన్.. బుధవారం ఈసీఐ అధికారుల్ని కలిశారు. ఆ బృందంలో అభిషేక్ సింఘ్వీ, జైరాం రమేశ్, భూపేశ్ భగల్, దీపా దాస్‌మున్సీ, రణదీప్ సుర్జేవాలా ఉన్నారు. మీనాక్షీ నటరాజన్‌పై కోర్టు కేసు ఉన్న కారణంగా ఆమె రాజ్యసభ నామినేషన్ పిటీషన్‌ను తిరస్కరిస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వ అప్పులుఅయితే దీనిపై కాంగ్రెస్ నేత అభిషేక్ సింఘ్వీ స్పందిస్తూ.. ఓ ప్రైవేటు ఫిర్యాదుపై మీనాక్షికి కోర్టు నోటీసు వచ్చిందని, కానీ ఆమెపై ఎటువంటి కోర్టు కేసు లేదన్నారు. తప్పుడు పద్ధతిలో మీనాక్షీ రాజ్యసభ నామినేషన్‌ను తిరస్కరించినట్లు ఆరోపించారు. రిటర్నింగ్ అధికారి తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. ప్రైవేటు ఫిర్యాదును కోర్టు పరిగణలోకి తీసుకోలేని కారణంగా , ఆమె పై ఎటువంటి కేసు పెండింగ్‌లో లేదని కాంగ్రెస్ నేతలు చెప్పారు. రిట్నరింగ్ ఆఫీసర్ నిర్ణయం చాలా పేలవంగా ఉందని, ఏకపక్షంగా కూడా ఉన్నట్లు సింఘ్వీ ఆరోపించారు.

**మీనాక్షిపై కేసు !**

మీనాక్షీ నటరాజన్‌ను తెలంగాణ ప్రజలు నికార్సైన గాంధేయవాదిగానే చూశారు. ఆమెపై క్రిమినల్ కేసులు ఉన్నాయనే ఆలోచన కూడా జనాలకు తెలియదు. 2025లో ఆమెపై క్రిమినల్ కేసుకు సంబంధించిన వ్యవహారం నడుస్తున్నట్టు తెలుస్తున్నదని, అంటే పక్కాగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఆమెపై కేసు నడుస్తున్నది. తన ప్రభుత్వంలో తనపైనే నమోదైన కేసుకు సంబంధించిన వివరాలు ఆమె వద్దే లేవు. కానీ ఎక్కడో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న బీజేపీ నేతలకు మాత్రం మీనాక్షీ కేసు వివరాలు చేరాయి. ఇదేమీ తెలియకుండానే మీనాక్షి నటరాజన్ తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. నామినేషన్ గడువు ముగిసేంత వరకు వేచిచూసిన అక్కడి బీజేపీ నేతలు.. నామినేషన్ పత్రాల పరిశీలనకు ముందు ఆమెపై తెలంగాణలో నమోదైన కొన్ని క్రిమినల్ కేసుల వివరాలను ఎన్నికల అఫిడవిట్‌లో సరిగ్గా పేరొనలేదని ఫిర్యాదు చేశారు. బీజేపీ ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించిన అధికారులు, నామినేషన్ పత్రాల్లో ఓ కేసులో రెస్పాండెంట్‌గా ఉన్న సమాచారం దాచారనే కారణంతో మీనాక్షీ నటరాజన్ నామినేషన్‌ను రిటర్నింగ్ ఆఫీసర్ ఆనంద్ శర్మ తిరస్కరించినట్టు సమాచారం.

# అత్యధిక కాలం ఎన్నికైన ప్రధానిగా మోదీ రికార్డు

## ప్రశంసల వర్షం కురిపించిన కేంద్ర క్యాబినెట్.. ప్రత్యేక తీర్మానం ఆమోదం



న్యూఢిల్లీ, నేటి ప్రస్థానం: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరో చారిత్రక మైలురాయిని చేరుకున్నారు. దేశ చరిత్రలో అత్యధిక కాలం వరుసగా ఎన్నికైన ప్రధానిగా కొనసాగిన నేతగా ఆయన కొత్త రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రివర్గం బుధవారం ప్రత్యేక తీర్మానం ఆమోదించి ప్రధాని మోదీ నాయకత్వాన్ని ప్రశంసించింది. 2014 మే 26న తొలిసారి ప్రధానమంత్రి పదవిని చేపట్టిన మోదీ, అనంతరం 2019లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఘన విజయం సాధించి రెండోసారి బాధ్యతలు స్వీకరించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ ఎన్డీయేకు విజయాన్ని అందించి మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో వరుసగా 4,399 రోజుల పాటు ప్రధానిగా కొనసాగి, మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న 4,398 రోజుల రికార్డును అధిగమించారు.ఈ సందర్భంగా సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం సాధించిన పురోగతిని కొనియాడుతూ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించింది. సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, మంత్రివర్గ సభ్యులంతా మద్దతు తెలిపారు. అనంతరం మంత్రులు లేచి నిలబడి చప్పట్లతో ప్రధానికి అభినందనలు తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన వివరాల ప్రకారం, మోదీ నాయకత్వంలో దేశం ఆర్థిక, మౌలిక సదుపాయాలు, డిజిటల్ సేవలు, అంతర్జాతీయ సంబంధాలు వంటి పలు రంగాల్లో విశేష పురోగతి సాధించిందని క్యాబినెట్ పేర్కొంది. ప్రజల విశ్వాసాన్ని వరుసగా మూడు సాధారణ ఎన్నికల్లో పొందిన నాయకుడిగా మోదీ ప్రత్యేక గుర్తింపు పొందారని తీర్మానంలో పేర్కొన్నారు.దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ భారతదేశాన్ని ప్రపంచ వేదికపై మరింత బలంగా నిలబెట్టడంలో ప్రధాని మోదీ కీలక పాత్ర పోషించారని కేంద్ర మంత్రివర్గం అభిప్రాయపడింది.

# 80, 90లోకి వచ్చిన తరువాత ఆ షాట్లు ఆడొద్దు పంత్: అశ్విన్





ఇస్లామాబాద్: అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన ఏకైక టెస్టులో టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్, కెఎల్ రాహుల్ సెంచరీలతో కదం తొక్కి విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ మ్యాచ్‌లో ఏడు వికెట్లు తీసిన మానవ్ సుతార్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. ఈ మ్యాచ్‌లో రిషబ్ పంత్ 81, సాయి సుదర్శన్ 81 పరుగులు చేసి వెనుదిరిగారు. దీంతో ఇద్దరు సెంచరీ మిస్ చేసుకున్నారు. రిషబ్ పంత్ గతంలో 80 నుంచి 99 పరుగుల వద్ద చాలా సార్లు ఔటై సెంచరీ మిస్ చేసుకున్నాడు. పంత్ అడ్డదిడ్డమైన షాట్లు ఆడి వికెట్ పారేసుకుంటున్నాడని మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మండిపడుతున్నారు. అతడికి సెంచరీ మిస్ కావడంతో టీమిండియాకు చాలా నష్టం జరుగుతోందని, బ్యాట్స్ మెన్ టెస్టుల్లో ఎక్కువ బంతులు ఆడడంతో ఎక్కువ పరుగులు చేయాలని సలహా ఇచ్చాడు. 50 టెస్టులు ఆడిన పంత్ ఎనిమిది సెంచరీలు చేసి ఎనిమిది శతకాలు చేజార్చుకున్నాడని అశ్విన్ తెలియజేశారు. టెస్టుల్లో దూకుడైన బ్యాట్స్ మెన్లు దొరకడం అరుదు అని, 80ల్లోకి వచ్చిన తరువాత ఔట్ కావడం అనేది టీమిండియాకు నష్టం కలిగిస్తుందన్నాడు. టెస్టుల్లో సెంచరీలతో చేయడంతో పాటు బ్యాట్స్‌మెన్ భారీగా పరుగులు చేయాలని సూచించాడు. ప్రతి బ్యాట్స్‌మెన్ తప్పులు చేయడం అనేది సర్వసాధారణం అని, రిషబ్ పంతే పదే పదే అవే తప్పులు చేస్తున్నాడని, తప్పులు సరిదిద్దుకుంటే భారీగా పరుగులు చేసే అవకాశం ఉందన్నారు. హంగేరీ, కజికిస్థాన్ జట్ల మధ్య జరిగిన ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో పెను ప్రమాదం తప్పింది. మ్యాచ్ జరుగుతున్న సమయంలో స్పైడర్ కెమెరా తీగలు తెగి మైదానంలో పడిపోయింది. దాదాపు 20 మీటర్ల ఎత్తు నుంచి అది మైదానంలో పడింది. ఆ పక్కనే కెమెరామెన్ ఉన్నాడు. అతడికి కాస్త దూరంలో స్పైడర్ కెమెరా పడిపోయింది. దీంతో మ్యాచ్ నిర్వహకులపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. సరైన ఏర్పాట్లు చేయని ఫెడరేషన్‌పై చర్యలు తీసుకోవాలని అభిమానులు డిమాండ్ చేస్తున్నారు.

# అంబులెన్స్లోనే సుఖప్రసవం..

## 108 సిబ్బంది సమయస్ఫూర్తితో తల్లీబిడ్డలు క్షేమం

మేడ్చల్: ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం ప్రాంతానికి చెందిన నిషా భాను (27), రెండో కాన్పు సమయం రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఉప్పల్ 108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నాగరాజు, పైలట్ ఉపేందర్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని గర్భిణిని ఆస్పత్రికి తరలించడం ప్రారంభించారు. అయితే మార్గమధ్యలో పురిటి నొప్పులు తీవ్రం కావడంతో డాక్టర్ల సూచనలతో, అంబులెన్స్లోనే ప్రసవం నిర్వహించారు. సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో నిషా భాను పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. అనంతరం తల్లి, శిశువును సురక్షితంగా ఉప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స కోసం చేర్పించారు. ప్రస్తుతం తల్లీబిడ్డలు ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. అత్యవసర పరిస్థితిలో చాకచక్యంగా స్పందించి సురక్షిత ప్రసవం జరిపిన ఉప్పల్ 108 అంబులెన్స్ సిబ్బంది నాగరాజు, ఉపేందర్ల సేవలను కుటుంబ సభ్యులు, స్థానికులు ప్రశంసించారు. వారి సమయస్ఫూర్తి కారణంగా తల్లీబిడ్డలు సురక్షితంగా ఉండటంతో అందరూ హర్షం వ్యక్తం చేశారు.

# హైడ్రా సన్నద్ధత ఏదీ?

### తొలి వర్షానికే అతలాకుతలమైన భాగ్యనగరం

### అత్యవసర బృందాల ఏర్పాటు ఆలస్యం.. హైడ్రా పనితీరుపై విమర్శల వెల్లువ



**హైదరాబాద్, నేటి ప్రస్థానం:** వర్షాకాలం ప్రారంభంలోనే కురిసిన భారీ వర్షానికి హైదరాబాద్ నగరం అతలాకుతలమైంది. రహదారులు జలమయం కావడం, ట్రాఫిక్ జామ్‌లు, చెట్లు కూలిపోవడం వంటి ఘటనలతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైడ్రా (HYDRAA) సన్నద్ధతపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఓఆర్ఆర్ పరిధిలోని జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్లలో మొత్తం 300 మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినప్పటికీ, వాటి అమలులో జాప్యం జరిగినట్లు తెలుస్తోంది. వర్షాకాలానికి ముందే నాలాలు, రహదారుల పక్కన పేరుకుపోయిన చెత్త, పూడిక మట్టి, వ్యర్థాలను తొలగించాల్సి ఉండగా ఆ పనులు పూర్తిస్థాయిలో జరగలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.వర్షపు నీటిని దారి మళ్లించేందుకు మూడు కార్పొరేషన్ల పరిధిలో 889 స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు ప్రకటించారు. అలాగే హైడ్రా ఆధ్వర్యంలో 51 డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. అదనంగా 1,450 మంది ఆపదమిత్ర వాలంటీర్లను సిద్ధంగా ఉంచినట్లు ప్రచారం చేసినప్పటికీ, వర్షం ప్రారంభమైన సమయంలో వారు క్షేత్రస్థాయిలో కనిపించకపోవడం ప్రశ్నలు రేకెత్తిస్తోంది. వర్షం మొదలైన తర్వాతే హైడ్రా బృందాలు రంగంలోకి దిగడంతో అప్పటికే అనేక ప్రాంతాలు నీటమునిగిపోయాయి. పలుచోట్ల చెట్లు కూలిపోవడం, ప్రధాన రహదారులపై ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు గంటల తరబడి ఇబ్బందులు పడ్డారు. దీంతో వర్షాకాలం ప్రారంభంలోనే హైడ్రా పనితీరుపై ప్రజలు, నెటిజన్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.గత ఏడాది కూడా మాన్‌సూన్ నిర్వహణలో పలు సమస్యలు తలెత్తినప్పటికీ, వాటి నుంచి తగిన పాఠాలు నేర్చుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముందస్తు చర్యల కోసం మే నెలలోనే టెండర్లు పూర్తి చేయాల్సి ఉండగా, ఈ నెల ప్రారంభంలోనే వాహనాలు, కార్మికుల నియామకానికి టెండర్లు పిలవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శకులు అంటున్నారు.హైడ్రాకు జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల పరిధిలో వర్షాకాల నిర్వహణ కోసం సుమారు రూ.100 కోట్ల నిధులు కేటాయించినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఫలితాలు కనిపించడం లేదని నగరవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్, రెవెన్యూ, పోలీసు శాఖలతో సమన్వయం పెంచి ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.వర్షాకాలం ఇంకా ప్రారంభ దశలోనే ఉండగా, రానున్న రోజుల్లో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో హైడ్రా యంత్రాంగం వెంటనే అప్రమత్తమై సమగ్ర కార్యాచరణతో ముందుకు రావాలని ప్రజలు కోరుతున్నారు.

EDITED , PRINTED, PUBLISHED & OWNED BY PRINTED AND PUBLISHED BY MAHESH ETABONIA ON BEHALF OF NETI PRASTAVANAM MEDIA NETWORK , HNO-14-249/1/37 SAI NAGAR COLONY,MEDCHAL(V) MEDCHAL MALIKAJGIRI, -501401 at 14-249/1/37 Sai Nagar Colony, MEDCHAI, TELANGANA STATE , EDITOR : MAHESH ETABONIA :9908086026 Website : https://netiprasthanam.in/



# ఎయిర్ ఫోర్స్ అకాడమీ పాసింగ్ అవుట్ పరేడ్‌కు పకడ్బందీ భద్రత

**గుమ్మడిదల మున్సిపాలిటీ అన్నారం ఎయిర్ ఫోర్స్ గేట్ వద్ద ఏర్పాట్ల పరిశీలన**



**గుమ్మడిదల, జూన్ 10 ( నేటి ప్రస్థానం ):** ఈ నెల 13న నిర్వహించనున్న ఎయిర్ ఫోర్స్ అకాడమీ పాసింగ్ అవుట్ పరేడ్ సందర్భంగా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం ఎయిర్ ఫోర్స్ అకాడమీ గేట్ వద్ద భద్రతా ఏర్పాట్లను సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు. బుధవారం ఎయిర్ ఫోర్స్ అకాడమీ ప్రధాన ప్రవేశ ద్వారం వద్దకు చేరుకున్న ఎస్పీ, పరేడ్ సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల తనిఖీలు, పార్కింగ్ ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు తదితర అంశాలను సమీక్షించారు. కార్యక్రమానికి హాజరయ్యే విశిష్ట అతిథులు, అధికారులు, శిక్షణ పూర్తి చేసుకునే క్యాడెట్లు మరియు వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, సంబంధిత విభాగాలతో సమన్వయం పెంచుకుని పరేడ్ విజయవంతానికి కృషి చేయాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో పటాన్‌చెరు డీఎస్పీ ప్రభాకర్, జిన్నారం సీఐ రమణారెడ్డి, ఎస్ఐ లక్ష్మీకాంత్ రెడ్డి తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# కిషన్ వర్సెస్ రేవంత్

**హైదరాబాద్, జూన్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల కాలంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని టార్గెట్ చేశారు. బీజేపీపై పదే పదే విమర్శలు చేస్తున్నారు. గత రెండేళ్లలో బీజేపీపై ఇలాంటి, ఈ స్థాయిలో రేవంత్ రెడ్డి విమర్శలు చేయలేదు. కానీ గత కొన్ని రోజుల నుంచి బీజేపీ కేంద్ర నాయకత్వం, మోదీ, కిషన్ రెడ్డిలతో సహా అందరిపైనా విమర్శలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సహాయ నిరాకరణ చేస్తుందన్నది రేవంత్ రెడ్డి ఆరోపణ. అయితే బీజేపీ నేతలు మాత్రం పాలన చేతకాక కేంద్ర ప్రభుత్వం పై రేవంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నారంటున్నారు. గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే రేవంత్ రెడ్డి తనకు ప్రధాన ప్రత్యర్థి బీఆర్ఎస్ కాదని, బీజేపీ మాత్రమేనని ఫిక్సయినట్లు తెలిసింది. తెలంగాణలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని అన్నదాతలు ఆందోళనకు దిగుతున్నారు. అయితే ఇందుకు కేంద్ర ప్రభుత్వం సహకరించడం లేదని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. మరో వారం రోజుల్లో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం సేకరిస్తుందని, దానిని కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. అందుకు కిషన్ రెడ్డి కూడా కేంద్రంతో సహకరించాలని కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వంలో రాష్ట్రానికి రావాల్సిన అనుమతులను కిషన్ రెడ్డి కావాలని అడ్డుకుంటున్నారంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. మెట్రో రైలు విస్తరణ, మూసీ సుందరీకరణ పనులకు కేంద్రం సహకరించకపోవడానికి కిషన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం పెద్దలతో మాట్లాడినందునేనని రేవంత్ ఆరోపిస్తున్నారు. అలాగే తుమ్మడి హట్టి ప్రాజెక్టుకు సంబంధించి అవసరమైన స్థలం కోసం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తో చర్చించాలనుకున్నప్పటికీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాత్రం అందుకు సహకరించడం లేదని చెబుతున్నారు. ఇలా దాదాపు అన్ని అంశాల్లోనూ కేంద్ర ప్రభుత్వంతో పాటు కిషన్ రెడ్డిని కూడా రేవంత్ రెడ్డి టార్గెట్ చేయడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల కోసమే ఈ విమర్శలు చేస్తున్నారని బీజేపీ ఆరోపిస్తుంది. బీజేపీ తెలంగాణలో పుంజుకుంటుందని భావించి రేవంత్ రెడ్డి డైవర్షన్ డ్రామాలకు తెరలేపుతున్నారంటూ బీజేపీ చీఫ్ రామచంద్రరావు లాంటి నేతలు ఆరోపిస్తున్నారు. మొత్తం మీద తెలంగాణ రాజకీయాల్లో రేవంత్ వర్సెస్ కిషన్ రెడ్డి మధ్య మాటల యుద్ధం వాడి వేడిగా జరుగుతుంది.

# దుమాయిలో రోడ్డు ప్రమాదం

## ముగ్గురు తెలంగాణ వాసుల మృతి

## మంత్రి పొన్నం సంతాపం

**హైదరాబాద్:** దుబాయ్లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జగిత్యాల జిల్లా కోడిమ్యాల మండలం నమిలికొండకు చెందిన సయ్యద్ సలీం, మెట్పల్లి గాజులపేటకు చెందిన అబ్దుల్ రఫీక్, మల్యాల మండలం తక్కలపల్లికి చెందిన గోలపల్లి తిరుపతి మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ విషాద ఘటనపై వెంటనే ఎన్నారై అడ్వైజరీ సెల్ ఛైర్మన్తో మాట్లాడి సహాయక చర్యలు చేపట్టాలని, మృతదేహాలను వీలైనంత త్వరగా వారి స్వస్థలాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుంది. వారి కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.





## భూ నిర్వాసిత రైతుల ఆవేదనతో

# దద్దరిల్లిన వార్డు సభ

**టీజీఐఐసీ భూముల బాధితులకు న్యాయం ఎప్పుడంటూ అధికారులను నిలదీసిన రైతులు**

**ఇళ్ల స్థలాల హామీ అమలు చేయాలని డిమాండ్**

**ఖాళీ కుర్చీలతో వెలవెలబోయిన ప్రజాపాలన సభ**

**వార్డు సభకు ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ ప్రభాకర్**





**గుమ్మడిదల, జూన్ 10( నేటి ప్రస్థానం ):** టీజీఐఐసీకి కేటాయించిన సర్వే నంబర్ 109 భూముల బాధిత రైతుల ఆవేదనతో గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన వార్డు సభ దద్దరిల్లింది. భూములు కోల్పోయి ఏళ్ల తరబడి గడుస్తున్నా నష్టపరిహారం, ఇళ్ల స్థలాల హామీలు అమలు కావడం లేదంటూ రైతులు అధికారులను నిలదీశారు. గత సమావేశాల్లో ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడంపై తీవ్ర అసంతృ ప్తి వ్యక్తం చేశారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం గుమ్మడిదలలో 1, 2, 11, 12, 13, 14, 15 వార్డులకు సంబంధించిన వార్డు సభ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతులు, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు తదితర అంశాలపై చర్చించారు. అయితే సభ ప్రారంభమైన కొద్దిసేపటికే టీజీఐఐసీ భూముల అంశం ప్రధాన చర్చగా మారింది. భూములు కోల్పోయిన రైతులు తమకు ఇప్పటికీ పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల అభివృద్ధి కోసం భూములు సేకరించిన సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాలేదని ఆరోపించారు. భూములు కోల్పోయిన రైతులకు తగిన నష్టపరిహారం, పునరావాసం, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని చెప్పినా ఇప్పటికీ కొందరు రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఒకే గ్రామానికి చెందిన కొందరికి పరిహారం అందగా, మరికొందరికి ఇప్పటికీ అందకపోవడం అన్యాయమని మండిపడ్డారు. భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని గతంలో ప్రకటించిన హామీని వెంటనే అమలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. భూములు పోయి జీవనాధారం కోల్పోయిన కుటుంబాలు అద్దె ఇళ్లలో జీవనం సాగిస్తున్నాయని, ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. గత వార్డు సభలో కూడా ఇదే అంశాన్ని లేవనెత్తామని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పినా ఇప్పటివరకు ఎలాంటి పురోగతి కనిపించలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను వినడానికే సభలు నిర్వహిస్తున్నారా లేక పరిష్కరించడానికి నిర్వహిస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రతి సమావేశంలో ఒకే సమస్యను ప్రస్తావించాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని పేర్కొన్నారు. రైతుల ప్రశ్నలకు అధికారులు స్పష్టమైన సమాధానాలు ఇవ్వలేకపోవడంతో సభలో కొంతసేపు రసాభాస చోటుచేసుకుంది. భూములు కోల్పోయిన కుటుంబాలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని రైతులు హెచ్చరించారు. ప్రజాపాలన కార్యక్రమం పేరుతో నిర్వహించిన ఈ వార్డు సభలో ప్రజల హాజరు ఆశించిన స్థాయిలో కనిపించలేదు. సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అనేక కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. గతంలో లేవనెత్తిన సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ప్రజల్లో విశ్వాసం తగ్గిపోయిందని, అందుకే సభలకు హాజరు కావడానికి ఆసక్తి చూపడం లేదని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులతో చర్చిస్తున్నట్లు తెలిపారు. అతి త్వరలో న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. బాధిత రైతాంగానికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దీనితో సభలోని రైతులు సర్దుమనిగారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ ప్రభాకర్ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. “అరైవ్ అలైవ్” కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, హెల్మెట్ వినియోగం లేకపోవడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామాలు, కాలనీలు, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణలో మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ సంధ్యా రెడ్డి, కమిషనర్ దశరథ్, ఎస్సై లక్ష్మీకాంత్ రెడ్డి, తహసీల్దార్ పరమేశం, కౌన్సిలర్లు పద్మ, మాధవి, మూడుచింతల నరేందర్ రెడ్డి, కత్తుల రమేష్, ప్రమీల, కో-ఆప్షన్ సభ్యుడు ఫయాజుద్దీన్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్స్

**డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ రుసుములు పెంపు**

దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల విద్యా సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చర్యలు చేపడుతోందని డిప్యూటీ సీఎం భట్టి వ్యాఖ్యానించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ లోయర్ ట్యాంక్‌బండ్‌లో రూ.110 కోట్లతో పది అంతస్తుల అంబేద్కర్ నాలెడ్జ్ టవర్‌ను నిర్మించనున్నట్లు చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు భోజన రుసుములను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచుతూ ప్రతి నెలా నిధులు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలోని దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులను ప్రపంచస్థాయి పోటీకి సన్నద్ధం చేసేలా విద్యా సాధికారత కోసం ప్రభుత్వం చరిత్రాత్మక చర్యలు చేపడుతోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హైదరాబాద్ లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేడ్కర్ భవన్ ప్రాంగణంలో రూ.110 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన ప్రతిష్టాత్మక అంబేద్కర్ నాలెడ్జ్ టవర్ నిర్మాణ స్థలాన్ని సోమవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అంబేడ్కర్ నాలెడ్జ్ టవర్ అనేది కేవలం ఇటుకలు, సిమెంట్‌తో కట్టే సాధారణ భవనం కాదని, కోట్ల మంది దళిత, గిరిజన, వెనుకబడినవర్గాల యువత భవిష్యత్తును సరికొత్తగా తీర్చిదిద్దే ఒక విజ్ఞాన క్షేత్రమని అభివర్ణించారు. అధునాతన హంగులతో సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు పది అంతస్తుల భారీ నిర్మాణంగా ఈ టవర్‌ను రూపుదిద్దనున్నట్లు వెల్లడించారు. ఈ భవనంలో అంతర్జాతీయ స్థాయి డిజిటల్ లైబ్రరీలు, అత్యాధునిక ఈ-లెర్నింగ్ సెంటర్లు, ఉన్నత విద్యా పరిశోధన విభాగాలు, సివిల్స్, ఇతర పోటీ పరీక్షల ఉచిత శిక్షణ కేంద్రాలు, అంతర్జాతీయ సెమినార్ల కోసం కాన్ఫరెన్స్ హాళ్లు, నిపుణులతో కెరీర్ గైడెన్స్ యూనిట్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. పేద విద్యార్థులు ఖరీదైన కోచింగ్‌ల కోసం హైదరాబాద్‌కు వచ్చి ఇబ్బంది పడకుండా తమ సొంత జిల్లాల పరిధిలోనే శిక్షణ పొందేలా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో చదువుకుంటున్న విద్యార్థుల ఇబ్బందులను తొలగించేందుకు ఇక నుంచి ప్రతి నెలా డైట్, కాస్మెటిక్ రుసుములను బకాయిలు లేకుండా సకాలంలో విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి హామీ ఇచ్చారు. గత పదేళ్ల భారాస పాలనలో విద్యార్థుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేశారని విమర్శించిన ఆయన.. ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా తమ ప్రభుత్వం భోజన రుసుములను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను ఏకంగా 200 శాతం పెంచి ఇస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా శిథిలావస్థకు చేరిన సంక్షేమ హాస్టళ్ల పునర్నిర్మాణాన్ని అత్యంత ప్రాధాన్యతతో చేపట్టామని ఇందులో భాగంగానే నింబోలిఅడ్డాలోని చారిత్రాత్మక ఎస్సీ హాస్టల్‌కు నూతన భవనాన్ని యుద్ధప్రాతిపదికన